క్లుప్తంగా

నేడు ప్రపంచ వృద్ధుల దినోత్సవం

నల్లగొండ టూటౌన్ : నల్లగొండలోని లీగల్ సెల్ కోర్టు కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సముద్రాల మల్లికార్జున్, సుదర్శన్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం సభ్యులు హాజరుకావాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

చిట్యాల : మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన డ్రైవర్ కొండ ప్రసాద్ గౌడ్(28) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆ గ్రామానికి చెందిన హరిహర అంబికా ఆంజనేయ లారీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సేకరించిన రూ.50వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కొత్త వెంకటేషంగౌడ్, ఉపాధ్యక్షుడు మెట్టు నర్సింహ, కార్యదర్శి గుంజ సుధాకర్, కోశాధికారి వీరమల్ల రాములు, సలహాదారుడు పాకాల నర్సింహ, కార్యవర్గ సభ్యులు కొత్త భాస్కర్‌గౌడ్, మామిడి అశోక్ గౌడ్, అవుల సత్తయ్య, కొత్త మల్లేష్, పల్లపు వెంకన్న, చిట్టిపోలు శివ, మల్లేష్ పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా రవినాయక్



నల్లగొండ టూ టౌన్ : హనుమాన్ శక్తి జాగరణ నల్లగొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన రమావత్ రవినాయక్ ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణం లోని క్రాంతి నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన సమితి నియోజకవర్గ స్థాయి సమావేశంలో రవినాయక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురు స్వాములు కత్తుల జగన్, సామ ప్రభాకర్‌రెడ్డి, మాశెట్టి వెంకటయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ముత్యాలమ్మ ఆలయ ఉత్సవాలు

కట్టంగూర్ : మండల కేంద్రంలో కురుమర్తి రోడ్డు వెంబడి నూతనంగా నిర్మించిన ఆలయాల్లో ముత్యాలమ్మ తల్లి, వనం మైసమ్మ తల్లి విగ్రహాలు ప్రతిష్ఠించి సోమవారం నుంచి గురువారం వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

సీఎంను కలిసిన కొండూరు

నల్లగొండ టూటౌన్ : రజక, నాయీ బ్రాహ్మణులకు నెలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆత్మ గౌరవ భవనాలు, ఆధునిక ల్యాండ్రీలు, సెలూన్ షాపుల ఆధునీకరణలకు రూ.2 లక్షల చొప్పున మంజూరు చేసిన సందర్భంగా ఆదివారం సూర్యాపేటలో సీఎం కేసీఆర్‌ను ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంబీసీలకు బాటసగా నిలిచి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అవకాశాలు కల్పించడంపై సీఎంకు ధన్యవాదాలు తెలియజేశారు.

సవార్ల పండుగ



సవార్లకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

కనగల్ : మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో కులమతాలకు అతీతంగా ఆదివారం సవార్ల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆల్వీసేస్, మైబుసాబ్, పెద్ద ఖాసీం, చిన్న ఖాసీంల సవార్లకు గ్రామస్తులు నీళ్లు పోసి కొబ్బరికాయలు కొట్టారు. దట్టీకి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామశివారులోకి తరలించి సంప్రదాయబద్ధంగా బావిలో సవార్లను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు శివయ్య, ఎంపీటీసీ పులకరం అండాలువెంకటేశం, ఉప సర్పంచ్ జోగు సురేందర్, మాజీ సర్పంచ్ పులకరం క్షేత్రయ్య, పులకరం అశోక్ ముజావర్లు యకాలపు అంజయ్య, మెరుగు మైసయ్య, తోకల లింగయ్య, బొందు లింగయ్యలు పాల్గొన్నారు.

ధర్మ మార్గంలో నడవాలి

కేతేపల్లి : ప్రతిఒక్కరూ ధర్మమార్గంలో నడవాలని పలువురు ముస్లిం మత పెద్దలు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ముస్లిం మండల జోడు ఇస్తమా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక సందేశాలు ఇచ్చారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, అల్లా బోధనల ప్రకారం సమాజంలో ప్రతిఒక్కరు తోటి వారికి చేతనైన సాయం చేయాలన్నారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ మండల అధ్యక్షుడు ఎండీ.యూసుఫ్‌జానీ, ముస్లింలు షేక్ మునీర్, సయ్యద్ ఇబ్రహీం, షేక్ జాకీర్, లతీఫ్‌పాషా, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలో సగం సీట్లు ఖాళీ..

- గురుకులాల మాదిరిగా మెనూ
- విశాలమైన గదులు
- అన్ని వసతులు ఉన్నా చేరడానికి ముందుకురాని విద్యార్థులు



నార్కట్‌పల్లిలోని బాలుర వసతి గృహం

నార్కట్‌పల్లి : గతంలో ప్రభుత్వ వసతి గృహాల్లో సీటు పొందాలంటే ఎంతో శ్రమపడాల్సి వచ్చేది. వాటిలో సీటు రావాలంటే నిబంధనల ప్రకారం అన్ని సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ పోటీ ఎక్కువగా ఉండేది. కానీ అలాంటి వసతి గృహాలకు నేడు విద్యార్థులు కరువైపోతున్నారు. వసతి గృహాల్లో విద్యార్థులు సరిపడా చేరకపోవడంతో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. కనీసం సగం మంది విద్యార్థులు కూడా చేరకపోవడంతో హాస్టల్ వార్డెన్లు విద్యార్థులను వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది.

మండలంలో రెండు హాస్టళ్లు

నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని బాలుర బీసీ హాస్టల్, బి.వెల్లంల గ్రామంలో బాలికల ఎస్సీ హాస్టల్ ఉన్నాయి. ఆ హాస్టళ్లు సొంత భవనంలో కొనసాగుతున్నాయి. హాస్టల్ భవనాలు విశాలంగా ఉండి విద్యార్థులు లేకపోవడంతో బోసిపోయినట్లు కనబడుతున్నాయి. గతంలో నార్కట్‌పల్లిలో బాలుర బీసీ, ఎస్సీ హాస్టళ్లు ఉండేవి. విద్యార్థులు లేకపోవడంతో ఎస్సీ హాస్టల్ తొలగించారు.

రెండు హాస్టళ్లలో 133 మంది మాత్రమే

మండల కేంద్రలో ఉన్న బాలుర బీసీ హాస్టల్‌లో 250 సీట్లు ఉన్నాయి. ప్రస్తుతం 83 మంది విద్యార్థులు ఉన్నారు. బి వెల్లంలలో ఉన్న బాలికల ఎస్సీ హాస్టల్‌లో 120 సీట్లు ఉన్నాయి. గతంలో 60 మంది విద్యార్థినులు ఉండేవారు. ప్రస్తుతం 50 మందితో హాస్టల్ కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఈ హాస్టల్‌లో ఎస్సీ తోపాటు బీసీ విద్యార్థినులకు కూడా అవకాశం కల్పిస్తున్నారు. హాస్టల్‌లో విద్యార్థినులు లేకపోవడంతో రూములు ఖాళీగా ఉంటున్నారు. ప్రభుత్వం అన్ని వసతులతో దాదాపు 350 మంది వరకు ఉండే విధంగా నార్కట్‌పల్లి, బి వెల్లంల గ్రామాల్లో పక్కా భవనాలను నిర్మించింది.

పెరగని విద్యార్థుల సంఖ్య

గురుకుల పాఠశాలల్లో ఏవిధంగా భోజనం పెడుతున్నారో అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో మెనూ మార్చి విద్యార్థులకు అందిస్తోంది. ఆదివారం రోజు చికెన్‌తో భోజనం పెడుతున్నారు. అయినా రోజురోజుకూ హాస్టళ్లలో విద్యార్థుల సంఖ్య తగ్గుతోంది. ఇందుకు ప్రధాన కారణం హాస్టల్ వార్డెన్లు విధులు సక్రమంగా నిర్వహించకపోవడం, అధికారుల పర్యవేక్షణ లేకుండా పోవడమేనని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడం, గురుకుల పాఠశాలలు పెరగడం కూడా హాస్టళ్లలో సీట్లు భర్తీ కాకపోవడానికి ఓ కారణం అని చెప్పవచ్చు.

వసతులు చక్కగా ఉన్నాయి

> గతంలో మాదిరిగా వసతి గృహంలో ఉండేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు. దీంతో సగం సీట్లు ఖాళీగా ఉన్నాయి. గత ఏడాది 50కి పైగా ఉన్న విద్యార్థుల సంఖ్య ఈ ఏడాది 83 కు పెరిగింది. మరో 15 మంది దరఖాస్తులు చేసుకున్నారు. గురుకుల పాఠశాలల్లో ఎలా భోజనం అందిస్తున్నారో మా వసతి గృహంలో కూడా అదే తరహాలో అందిస్తున్నాం. హాస్టల్‌లో వసతులు చక్కగా ఉన్నాయి.
>
> –చల్ల దయాకర్‌రెడ్డి, నార్కట్‌పల్లి బీసీ హాస్టల్ వార్డెన్

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



నల్లగొండ : రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి



నకిరేకల్ : కేక్ కట్ చేస్తున్న దైద రవీందర్



కేతేపల్లి : నివాళులర్పిస్తున్న నాయకులు



చండూరు : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న పాల్వాయి స్రవంతి

నల్లగొండ : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 79వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ రోడ్డులో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. జూకూరి రమేష్, నాగరాజు, దాసరి గిరి, అఫ్జల్‌ఖాన్, కత్తుల కోటి, మధు, నాగేశ్వర్‌రావు, నాంపల్లి నర్సింహ, పాషం రాంరెడ్డి, జంజిరాల గిరి, కాశీరాం, జూలకంటి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్‌లో రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి రవీందర్‌రెడ్డి, బొబ్బిలి నరసింహరెడ్డి, దైద స్వప్న, నకిరేకంటి మంగమ్మ, ధనమ్మ, మహ్మద్ యుసఫ్ పాల్గొన్నారు.

కేతేపల్లి : భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేతేపల్లిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీ నాయకులు వెంకటనర్సయ్య యాదవ్, కోట పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు నకిరెకంటి మంగమ్మ, బయ్యా ముత్తయ్య, ఎస్.కిరణ్, కోట శ్రీనివాస్, బాలరాజు, నగేష్ పాల్గొన్నారు.

చండూరు మండలంలో..

చండూరు : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల లింగయ్య యాదవ్, బొమ్మరబోయిన వెంకటేశం, కట్ట అంజయ్య, రఫీ, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు గండూరి నరసింహ, ఇరిగి శంకర్, దేవా, శంకర్, నరేందర్, మధు, రాజు సాగర్, శ్రీను, యాదయ్య, జన్ను, పంగ రామకృష్ణ, సంగెపు సురేష్, నాగేంద్ర, సురేష్, చొప్పరి లింగయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు. అదేవిధంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను చండూరు మండల పరిధిలోని ఇడికూడ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి టీ పీసీసీ అధికార ప్రతినిధి పాల్వాయి స్రవంతిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

మర్రిగూడ : గృహలక్ష్మి పథక దరఖాస్తులను ఆదివారం మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో రికార్డు అసిస్టెంట్ ముత్తయ్య పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం ఇంటి పరిస్థితి, ఇతర వివరాలు నమోదు చేసుకుంటున్నట్లు ముత్తయ్య తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ సల్వోజు యాదగిరిచారి, వట్టికోటి శేఖర్, కాటిక ప్రమీల, సత్యనారాయణ, లపంగి నర్సింహాలు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలోని హిందీ, ఇంగ్లిష్ టీజీటీ ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లిష్ టీజీటీ వారికి ఎంఏ ఇంగ్లీష్, బీఈడీ, హిందీ టీజీటీ వారికి హిందీ ట్రెనింగ్, అనుభవం కలిగి ఉండాలన్నారు. ఈ నెల 21 వరకు దరఖాస్తుల స్వీకరణ, 22న అభ్యర్థులకు డెమోతోపాటు అర్హత పత్రాల పరిశీలించనున్నట్లు తెలిపారు.

ఎన్ఎస్‌యూఐ నాయకుల ముందస్తు అరెస్టు

కేతేపల్లి : సూర్యాపేటలో సీఎం కేసీఆర్ పర్యటనను ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ప్రకటించిన నేపథ్యంలో మండలంలోని ఎన్ఎస్‌యూఐ నాయకులను ఆదివారం కేతేపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వదిలేశారు. అరెస్టయిన వారిలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అల్లి అంజన్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

పేద కుటుంబాలకు అండగా నిలుస్తా



అన్నం కృష్ణ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు : ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి ఎల్లవేళలా అండగా నిలుస్తానని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన యువ రైతు అన్నం కృష్ణ అప్పుల బాధతో 10 రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం జరిగిన దశదిన కర్మకు రాజగోపాల్‌రెడ్డి హాజరై కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ. రెండు లక్షల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పంటల దిగుబడి రాక అప్పులపాలై ఆత్మహత్య చేసుకుంటున్న రైతులను నిలవరించడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పంటలకు నష్టం జరిగితే రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జాల వెంకన్న, బూడిద లింగయ్య, పందుల భాస్కర్, ఎండీ అన్వర్, మందుల బీరప్ప, ఆరకంటి పాపయ్య, ఐతగోని బుచ్చయ్య, మందుల నర్సింహ, చిలుకరాజు నర్సింహ, మందుల స్వామి, గంజి ధనంజయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం



వృద్ధురాలితో మాట్లాడుతున్న చలమల్ల కృష్ణారెడ్డి

చండూరు(గట్టుప్పల్) : బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. ప్రజాచైతన్య యాత్ర గట్టుప్పల్ మండలం వెల్మకన్నె, గట్టుప్పల్, తేరట్‌పల్లి, శేరిగూడెం, ఖమ్మగూడెం, అంతంపేట నామాపురం గ్రామాల్లో ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గట్టుప్పల్ పోలీస్ స్టేషన్‌లో సిబ్బందిని నామమాత్రంగా ఏర్పాటుచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సొంత స్థలం ఉండి ఇల్లులేని వారికి రూ.5 లక్షలు, రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెరుపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రావుల రమేష్, యాదగిరి రెడ్డి, ఐలయ్య, శ్రీను, సురేష్, సుధాకర్, భీమనపల్లి సైదులు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్ సోమన్న

నల్లగొండ టూటౌన్ : నరేంద్రమోదీ ఖేలో భారత్ అనే నినాదంతో యువత క్రీడలపై మక్కువ పెంచుకునేలా ప్రోత్సహిస్తున్నారని కర్నాటక రాష్ట్రంలోని ఖానాపూర్ బీజేపీ ఎమ్మెల్యే విఠల్ సోమన్న అన్నారు. నరేంద్రమోదీ పాలన 9 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం, సెప్టెంబర్ 17న మోదీ జన్మదినం పురస్కరించుకొని ఆదివారం నల్లగొండలోని ఎన్జీ కాలేజీ మైదానంలో నమో కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా పోటీలు ఆడడం ద్వారా ధృడత్వంగా మారడంతోపాటు యువత ఆలోచన విధానం కూడా మారుతుందన్నారు. గెలుపోటములతో నిమిత్తం లేకుండా క్రీడల్లో పాల్గొనేందుకు ముందుకు రావాలన్నారు. యువత దేశ భవిష్యత్ నిర్మాణంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత రెడ్డి శ్రీదేవిరెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, గార్లపాటి జితేంద్రకుమార్, డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, ఓరుగంటి రాములు, పోతెపాక సాంబయ్య, షేక్ బాబా, సిద్దు, గడ్డం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

యోగాసన పోటీల్లో ప్రతిభ చూపాలి





జిల్లా కేంద్రంలోని శ్రీనగర్ కాలనీలో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

నల్లగొండ టూటౌన్ : వచ్చేనెలలో జరగనున్న రాష్ట్ర స్థాయి యోగాసన పోటీల్లో జిల్లాకు చెందినవారు ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరుతేవాలని నల్లగొండ ఆర్య సమాజ్ ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీనగర్ కాలనీలో జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్, బోధి ఫిట్‌నెస్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం ద్వారా జ్ఞాపకశక్తి, పెరడంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. శారీరకంగా ధృడంగా మారడంతోపాటు ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఇక్కడ ప్రతిభ కనబర్చిన వారిని వచ్చే నెల 14 నుంచి 16 వరకు హైదరాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారని తెలిపారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాయబోయిన శ్రీను, యోగా గురువు నామిరెడ్డి సుష్మ, ఫిజికల్ డైరెక్టర్ మల్లేష్, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నూతన రేషన్ దుకాణాలు ఏర్పాటయ్యేనా !

- ఉప ఎన్నిక సందర్భంగా ప్రకటించిన ప్రభుత్వం
- వివరాలు పంపిన స్థానిక అధికారులు
- నేటికీ ప్రారంభానికి నోచుకోని దుకాణాలు
- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు



జక్కలవారిగూడెం నుంచి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్న రావిగూడెం గ్రామస్తులు (ఫైల్)

మునుగోడు : నూతన గ్రామ పంచాయతీల్లో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూశారు. ఆ గ్రామాల ప్రజల ఆశ గత ఏడాది జరిగిన మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నిక పుణ్యమా అని నేరవేరింది. కొత్త దుకాణాలు మంజూరు చేసినట్లు ఎన్నికల ముందు ప్రభుత్వం ప్రకటించారు. కానీ నేటికీ రేషన్ దుకాణాలను ప్రారంభించలేదు. దీంతో గ్రామాల్లో నూతన రేషన్ దుకాణాల ఏర్పాటు ప్రకటనలకే పరిమితమా అనే సందేహాలు ఆయా గ్రామాల ప్రజల్లో కలుగుతున్నాయి.

గత ఏడాది ఆగస్టు 30న ప్రకటన

మునుగోడు మండలంలోని 4 గ్రామాలతోపాటు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలంలో 2 గ్రామాల్లో మొత్తం కలిపి 6 రేషన్ దుకాణాలు మంజూరు చేస్తున్నట్లు అప్పటి కలెక్టర్ 2022 ఆగస్టు 30వ తేదీన ప్రకటించారు. మంజూరైనవాటిలో మునుగోడు మండలంలోని గుండ్లోరిగూడెం, గంగోరిగూడెం, బీరేల్లిగూడెం, రావిగూడెం గ్రామాలు, చండూరు మండలంలోని గొల్లగూడెం, శేరిగూడెం గ్రామాలు ఉన్నాయి. ప్రకటన వచ్చి వెంటనే స్థానిక రెవెన్యూ అధికారులు ఆయా గ్రామాల కార్డుల సంఖ్యతోపాటు లబ్ధిదారుల సంఖ్యను జిల్లా అధికారులకు అందించారు. కానీ నేటికీ రేషన్ దుకాణాలను ప్రారంభించలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు గతంలో లాగానే పక్క గ్రామాలకు వెళ్లి రేషన్ దుకాణాల్లో బియ్యం తెచ్చుకుంటున్నారు. కొందరి ఇళ్లల్లో యువకులు ఉండడంతో ద్విచక్ర వాహనాలపై వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారు. అదే యువకులు లేని, వాహనం లేని వృద్ధులు బియ్యం తెచ్చుకునేందుకు పడరాని పాట్లు పడుతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గతంలో ప్రకటించిన ప్రకారం వెంటనే ఆయా గ్రామాల్లో రేషన్ దుకాణాలు ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

వృద్ధులు ఇబ్బంది పడుతున్నారు



> మా గ్రామంలో రేషన్ దుకాణం లేకపోవడంతో పక్క గ్రామంలో ఉన్న దుకాణం వద్దకు వెళ్లి బియ్యం తెచ్చుకునేందుకు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. పేదల సమస్యను అధికారులు దృష్టిలో పెట్టుకొని గతంలో ప్రకటించిన ప్రకారం వెంటనే మా గ్రామంలో రేషన్ దుకాణం ప్రారంభించాలి.
>
> -గుర్రం సత్యం, రావిగూడెం సర్పంచ్

దర్వేశిపురం ఆలయం వద్ద భక్తుల సందడి



సింధు యక్షగానం చేస్తున్న కళాకారులు

కనగల్ : భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మహిళా భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. రేణుక ఎల్లమ్మ అమ్మవారి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఆలయం వద్ద దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సింధు యక్షగానం గడ్డం శంకరయ్య బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు మల్లాచారి, శ్రవణాచారి, దామోదర్, మహేష్, శ్రీను, ఫణి, నాగరాజు సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, లింగస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

నకిరేకల్ : మండలంలోని నోముల జెడ్పీ హైస్కూల్‌లో 1985–86 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ పూర్తిచేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. అప్పటి గురువులు సత్యనారాయణ, భీంరెడ్డి సత్తిరెడ్డిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చిక్కు శ్రీనివాస్, చౌగోని యాదగిరి, శేఖర్, నర్సింహ, వెంకటేశ్వర్లు, సత్యవతి, మల్లేశ్వరి, నిర్మల, ఖదీర్, బుచ్చిరెడ్డి, రవికుమార్, పురుషోత్తం పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు



చిట్యాల : వెలిమినేడులో ముత్యాలమ్మ ఆలయానికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు



శాలిగౌరారం : తిరుమలరాయునిగూడెంలో మారెమ్మదేవతకు బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

చిట్యాల : మండలంలోని వెలిమినేడు గ్రామంలో ముత్యాలమ్మతల్లి బోనాల పండగను ఆదివారం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అందంగా అలంకరించిన బోనాలను డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామ శివారులోని ముత్యాలమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, యువతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని తిరుమలరాయునిగూడెంలో ఆదివారం మారెమ్మ దేవత బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మారెమ్మ దేవత ఆలయాన్ని ఉత్సవ నిర్వాహకులు అందంగా అలంకరించారు. బోనాల పండుగ సందర్భంగా ఆలయం వద్ద స్థానిక సర్పంచ్ గౌర వీరయ్య,ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

'కొండేటి మల్లయ్యకు కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి'

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్యకు ఇవ్వాలని నియోజకవర్గ నేతలు కోరారు. ఆదివారం స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 ఎన్నికల నుంచి కొండేటి మల్లయ్య నియోజకవర్గంలో ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతా నికి కృషి చేశారన్నారు. పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాసా కరుణాకర్‌రెడ్డి సామ రవీందర్‌రెడ్డి, బొప్పని యాదగిరి, పల్‌రెడ్డి మహిందర్‌రెడ్డి, ఆదిమల్ల మధు తోడుసు సైదులు, ఆదిమల్ల లక్ష్మయ్య, వి.వెంకటేశ్వర్లు, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పైపులైన్ లీకేజీకి మరమ్మతులు

మర్రిగూడ : మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి గ్రామ బస్టాండ్ ఎదురుగా కృష్ణా జలాల లీకేజీపై ఈ నెల 11న ×కృష్ణా జలాల పైపులైన్ లీకేజీ౯ కథనం సాక్షి దినపత్రికలో ప్రచురితమైంది. స్పందించిన అధికారులు పైపులైన్లకు మరమ్మతులు చేపట్టి లీకేజీని అరికట్టారు. సమస్య పరిష్కారానికి కృషిచేసిన సాక్షి దినపత్రికకు గ్రామస్తులు కృతజ్ఞతల తెలిపారు.

అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి

కేతేపల్లి : అర్హులైన దళితులందరికీ ప్రభుత్వం దళిత బంధు సాయం అందజేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని గుడివాడ ఎస్సీ కాలనీలో పర్యటించిన దళితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి నుంచి దళిత బంధు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. చినేని జానయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు రాచకొండ గోపి పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న గోలి ప్రభాకర్